ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 16.08.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పేయ్ వర్ధంతి సందర్భంగా దేశ ప్రజలు ఈరోజు ఘనంగా నివాళి అర్పిస్తున్నారు,
2. 12వ బ్రిక్స్ వాతావరణ మంత్రుల సమావేశం మన దేశం అధ్యక్షతన ఎల్లుండి నుంచి న్యూఢిల్లీలో జరుగుతుంది.
3. UGC-NET పరీక్షలో 84 సబ్జెక్టు లకు సంబంధించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈరోజు కీ విడుదల చేసింది.
4. దేశంలో వివిధ ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

**VAJPAYEE - DEATH ANNIVERSARY:**

భారతదేశ మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయీ వర్ధంతి సందర్భంగా దేశం ఆయనకు ఘనంగా నివాళులు అర్పించింది. భారతీయ జనతా పార్టీ ప్రముఖ నేత అయిన వాజ్‌పేయీ 2018లో ఇదే రోజున తుదిశ్వాస విడిచారు. అటల్ బిహారీ వాజ్‌పేయీ మూడుసార్లు దేశ ప్రధాన మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన మొదటి పదవీకాలం 1996లో కేవలం 13 రోజులు మాత్రమే కొనసాగింది. ఆ తర్వాత 1998 నుండి 1999 వరకు పదకొండు నెలల పాటు రెండవ విడతగా, అనంతరం 1999 నుండి 2004 వరకు పూర్తి కాలం పాటు ప్రధానిగా సేవలందించారు. ఆయన దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న'తో 2015లో సత్కరించబడ్డారు. మాజీ ప్రధాని స్మారక స్థలమైన 'సదైవ్ అటల్' వద్ద ప్రముఖులు నివాళులు అర్పించనున్నారు.

NSD

**REV.PREZ PM-VAJPAYEE TRIBUTE**:

మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్ పాయ్ వర్ధంతి సందర్భంగా న్యూఢిల్లీలోని సదైవ్ అటల్ స్మారకం వద్ద ఈరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ రాష్ట్రపతి రామ్ నాధ్ కోవింద్, రాజ్యసభ డిప్యూటి ఛైర్మన్ హరివంశ్ రాయ్, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీ, తదితరులు హాజరయ్యారు.  వాజ్ పాయ్ వారసత్వం దేశానికి ఎప్పుడూ స్ఫూర్తి నిస్తుందని, జాతి నిర్మాణంలో ఆయన నిబద్ధత తరతరాలకు స్ఫూర్తిదాయకరంగా ఉంటుందని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సామాజిక మాధ్యమంలో తెలిపారు.  భారతదేశ అభివృద్ధిలో వాజ్ పాయ్ పాత్ర అనన్య సామాన్యమైనదని ప్రధానమంత్రి అన్నారు. ఈరోజుకి కూడా ప్రజలకు సేవ చేయడంలో వాజ్ పాయ్ త్యాగ నిరతిని తలచుకునే విధంగా ఉన్నదని, భవిష్యత్తులో కూడా మార్గదర్శకమని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా చెప్పారు.

**NSD**

**PM - WOMEN RESERVATION**:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పార్లమెంటు రాష్ట్ర శాసనసభలలో మహిళా రిజర్వేషన్ల అమలును రాజకీయ వివాదంగా మార్చకుండా అన్ని పార్టీలు సమర్ధించాలని కోరారు. ఎర్రకోట ప్రాకారాల నుండి జాతినిద్దేశించి చేసిన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో, మహిళలను గౌరవించడానికి ముందుకు రావాలని దేశంలోని మహిళలు లోక్‌సభలోనూ, శాసనసభలలోనూ వీలైనంత త్వరగా 33 శాతం ప్రాతినిధ్యం పొందేలా చూడాలని ఆయన కోరారు. భారతదేశ విధానాలను రూపొందించడంలో మహిళలకు దోహదపడే అవకాశం లభించాలని ఆయన పేర్కొన్నారు.

**NSD**

**INDIA - BRICS MEETING:**

12వ బ్రిక్స్ వాతావరణ మంత్రుల సమావేశం భారత్ అధ్యక్షతన మంగళవారం రోజున న్యూఢిల్లీలో ప్రారంభమవుతుంది. ఈ సమావేశానికి సంబంధించిన వాతావరణ మార్పు,

స్థిరమైన అభివృద్ధి గురించి చర్చించడానికి వాతావరణ కార్యాచరణ సమితి, కాంటాక్ట్ గ్రూప్ రేపు సమావేశమవుతారు. భారత అధ్యక్షతన జరిగే బ్రిక్స్ 2026 సమావేశం స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరతల ఇతివృత్తంతో ఈ సమావేశం నిర్వహిస్తారు. కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో పర్యావరణ రక్షణ, సహకారాల గురించి చర్చలు జరుగుతాయని కేంద్ర మంత్రి తెలిపారు. బ్రిక్స్ సుస్థిరతమైన జీవన విధానం, విపత్తుల నుండి రక్షణ, ఆర్థికాభివృద్ధి, దత్తత వంటి నాలుగు అంశాలపై ఈ బ్రిక్స్ సమావేంలో చర్చిస్తారని కేంద్ర మంత్రి తెలిపారు.

**NSD**

## JHARKHAND – PROTEST:

జార్ఖండ్‌లో JPSC-JSSC నియామక పరీక్షలలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలతో విద్యార్థుల ఆందోళనలు మరింత ఉద్రిక్తతకు దారితీశాయి. నిరసనలో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధి తమ దిష్టిబొమ్మలను దహనం చేయనున్నట్లు విద్యార్థి నేతలు ప్రకటించారు. రాంచీలోని ఆల్బర్ట్ ఏక్కా చౌక్‌లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. తమ డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ఆందోళన కొనసాగుతుందని, ఇది 22వ రోజుకు చేరిందని విద్యార్థులు వెల్లడించారు. JPSC 11 నుండి 13వ పరీక్షలు JSSC-CGL పరీక్షలను రద్దు చేయాలని, అలాగే ఈ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

**NSD**

## NTA-ANSWER KEYS RELEASED:

జాతీయ పరీక్షల సంస్థ UGC-NET జూన్ 2026 పరీక్షకు సంబంధించి 84 సబ్జెక్టుల ప్రొవిజనల్ ఆన్సర్ కీలను విడుదల చేసింది. అభ్యర్థులు ఆన్సర్ కీలపై అభ్యంతరాలు తెలిపేందుకు ఛాలెంజ్ విండోను కూడా తెరిచింది, ఇది ఆగస్టు 18 వరకు అందుబాటులో ఉంటుంది. అభ్యర్థులు అధికారిక UGC-NET పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో ఆన్సర్ కీలను సవాలు చేయవచ్చు. సవాలు చేసే ప్రతి ప్రశ్నకు రెండు వందల రూపాయల ప్రాసెసింగ్ ఫీజు

వర్తిస్తుందని NTA తెలిపింది. ప్రతి అభ్యంతరానికి తగిన ఆధారాలను జత చేయాలని పేర్కొంది. వేరే ఏ ఇతర మోడ్ ద్వారా పంపిన అభ్యంతరాలు స్వీకరించబడవు అని స్పష్టం చేసింది. ప్రాసెసింగ్ ఫీజు చెల్లించడానికి ఈ నెల 18 చివరి తేదీ. ఇంగ్లీష్, కామర్స్ సోషియాలజీతో సహా మిగిలిన మూడు సబ్జెక్టుల ప్రశ్నపత్రాల్లోని వివిధ రకాల లోపాలకు సంబంధించి ఫిర్యాదులను పరిశీలించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు NTA తెలిపింది.

**NSD**

**J&K-BUDHA AMARNATH YATRA:**

జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్ జిల్లా మండి తహసీల్ రాజ్పురా గ్రామంలోని పురాతన బాబా budha అమర్‌నాథ్ ఆలయానికి పన్నెండు రోజుల పాటు జరిగే వార్షిక శ్రీ బుద్ధ అమర్‌నాథ్ యాత్ర రేపు ప్రారంభమై రాఖీ పౌర్ణమి వరకు, అంటే 2026 ఆగస్టు 28 వరకు కొనసాగనుంది. యాత్రికుల మొదటి బృందం రేపు జమ్మూలోని భగవతి నగర్ యాత్రి నివాస్ నుండి సరిహద్దు జిల్లా అయిన పూంచ్‌కు బయలుదేరనుంది. పూంచ్, రాజౌరి ప్రయాణ మార్గాలలో అధికారులు కట్టుదిట్టమైన బహుళ అంచెల భద్రత నిఘాను ఏర్పాటు చేశారు. భక్తుల కాన్వాయ్‌లు పోలీసుల రక్షణలో అదనపు కేంద్ర సాయుధ పోలీసు బలగాల మోహరింపుతో కదులుతాయి. యాత్రా మార్గంలో సామూహిక వంటశాలల ప్రాంతాలు, పార్కింగ్ లేఅవుట్‌లు ఆరోగ్య సంరక్షణ కేంద్రాలతో సహా అన్ని ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం స్థానిక సంస్థలు పూర్తి చేశాయి. శ్రావణ మాసంలో జరిగే ఈ బుద్ధ అమర్‌నాథ్ యాత్ర సముద్ర మట్టానికి నాలుగు వేల ఆరు వందల అడుగుల ఎత్తులో స్వయంభువుగా వెలిసిన తెల్లటి రాయి శివలింగం ఉన్న పురాతన ఆలయానికి నిర్వహిస్తారు.

**NSD**

**KERALAM ONAM FESTIVAL:**

కేరళ రాష్ట్రంలో అతిపెద్ద వార్షిక పండుగ అయిన తిరువోణం ఆగస్టు 26న జరుపుకోనున్న నేపథ్యంలో, రాష్ట్రం ఉత్సాహపూరితమైన పండుగ వాతావరణంలో మునిగిపోయింది. నేడు అథమ్‌తో ఓనం వేడుకలు ప్రారంభమయ్యాయి. ఓనం కేవలం ఒక్క రోజు పండుగ కాదు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఉదయం నుండి అధికారిక వేడుకలు అథమ్ రోజుతో ప్రారంభమయ్యాయి.

అథమ్ ముఖ్యమైన ప్రత్యేకతలలో 'అథ పూక్కలం' ఒకటి. ఇది ప్రతి ఇంట్లో రంగురంగుల పూలతో తయారు చేసే తిరువాణి కార్పెట్. తిరువోణం వరకు ప్రతిరోజు దీనికి కొత్త పూల రంగులను అద్దుతారు. మరొక ప్రధాన ఆకర్షణ మధ్య కేరళలోని త్రిపునితురలో జరిగే ఘనమైన 'అథచమయం' ఊరేగింపు.

**NSD**

**MD-WEATHER**:

అరుణాచల్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిస్సా, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈశాన్య రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లోనూ, చత్తీస్ గడ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లధాఖ్, గిల్గిట్, బాల్టిస్తాన్, జార్ఖండ్, కొంకణ్, గోవా, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కూడా అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

**VAJPAYEE - DEATH ANNIVERSARY:** The nation pays homage to former Prime Minister Atal Bihari Vajpayee on his death anniversary today. The BJP stalwart had breathed his last on this day in 2018. Vajpayee served as the Prime Minister on three occasions. His first term was for only 13 days in 1996. He served his second term for a period of eleven months from 1998 to 1999 and then a full term from 1999 to 2004. He was awarded India's highest civilian honour - Bharat Ratna - in 2015. Dignitaries will pay floral tributes to the former Prime Minister at his memorial Sadaiv Atal in the National Capital.

**JHARKHAND – PROTEST:** The JPSC-JSSC aspirants' agitation in Jharkhand has intensified, with students announcing fresh protest programmes over alleged irregularities in recruitment examinations.

As part of the next phase of the agitation, student leader's have announced that effigies of Chief Minister Hemant Soren and Congress leader Rahul Gandhi will be burnt across all 24 districts of Jharkhand today. They said that their protest had entered its 22nd day, with their key demands still unresolved. In Ranchi, the effigy-burning programme will be held at Albert

Ekka Chowk. The students are demanding cancellation of the JPSC 11th to 13th examinations and the JSSC-CGL examination, along with a CBI probe into alleged irregularities. The JPSC-JSSC Reform Manch has given the state government an ultimatum to take positive action by August 18th. The protesters have also, for the first time, demanded the resignation of Chief Minister Hemant Soren. They have announced a major protest outside the Chief Minister's residence on August 20th and said they would continue their agitation there if their demands are not addressed. The Reform Manch has said the agitation will be intensified in the coming days and will draw inspiration from the ideas and spirit of Bhagat Singh. They reiterated that the agitation would continue until concrete action is taken on their demands.

**NTA-ANSWER KEYS RELEASED:** The National Testing Agency (NTA) has released the provisional answer keys for 84 subjects of the UGC-NET June 2026 examination. The NTA has also opened the challenge window, which will remain open till the 18th of August. Candidates can challenge the answer keys online through the official UGC-NET portal. The NTA said that a processing fee of two hundred rupees per question challenged will be applicable. It added that candidates must support each challenge with documentary evidence. The Agency also noted challenges submitted through any other mode will not be entertained. The last date for payment of the processing fee is 18th of this month. The NTA said a Committee was constituted to examine complaints regarding various types of errors in the question papers for the remaining three subjects including English, Commerce and Sociology. It said that based on the Committee's recommendations, a separate Public Notice concerning these three subjects will be issued later today. The NTA has advised candidates to rely only on information published on its official website and verified social media handles.

**J&K-BUDHA AMARNATH YATRA:** The 12-day long annual Shri Buddha Amarnath Yatra 2026 to the ancient Baba Budha Amarnath Temple in Rajpura village of Mandi Tehsil in Poonch district is scheduled to begin tomorrow and will continue until August 28, 2026, culminating around Raksha Bandhan. The first batch of the pilgrims will depart from the Bhagwati Nagar Yatri Niwas in Jammu toward the border district of Poonch tomorrow. Authorities have enforced strict multi-tier security and

surveillance across Poonch, Rajouri, and transit routes. The convoys of the devotees will move under police escort, with additional Central Armed Police Forces (CAPF) deployed. District administration and local bodies have finalized arrangements, including water proof tents, community kitchen (Langar) locations, parking layouts, and health care stations along the pilgrimage route. The Budha Amarnath Yatra is an annual Hindu pilgrimage held annually during the auspicious monsoon month of Shravan (July-August) to the ancient Baba Budha Amarnath Temple dedicated to Lord Shiva located in Rajpura village in Mandi Tehsil of Poonch district. The shrine sits 4 thousand 600 feet above sea level and features a self-manifested white stone Shivling.

**KERALAM ONAM FESTIVAL:** Keralam is getting into the festive spirit as the state's biggest annualfestival, Thiruvonam, will be celebrated on August 26. The Onam festivities begin today with Atham. Onam is not just a one-day festival. The formal celebrations begin on Atham day, being observed across the state from this morning. A highlight of Atham is the Atha Pookkalam, the colourful floral carpet that households create, adding a new layer of flowers each day until Thiruvonam. Another major attraction is the grand Athachamayam procession at Tripunithura in central Kerala, where the state's rich culture and heritage come alive through traditional art forms and performances. At Sabarimala, the temple opens today for the monthly pooja, while the special Onam pooja will be held from August 24 to 28.

**PM - WOMEN RESERVATION**: Prime Minister Narendra Modi has urged

all parties to support the implementation of women's reservation in Parliament and state assemblies without making it a political fight. In his Independence Day address to the nation from the ramparts of Red Fort, Mr Modi asked them to step forward to honour women and ensure that country's women secure 33 per cent representation in the Legislative Assemblies and the Lok Sabha as soon as possible. He said that women should be given the opportunity to contribute to shaping India's policies. (**Byte - Narendra Modi)**

**AMIT SHAH-RAJASTHAN VISIT**: Union Home and Cooperation Minister

Amit Shah will lay the foundation stone of a new dairy plant at the Alwar Saras Dairy Complex in Alwar, Rajasthan today. He will also e-inaugurate

the Dairy Processing Plants and Cattle Feed Plants of various milk unions. At the event, the e-foundation stone will be laid and various development works worth 6 thousand 262 crore rupees across 17 districts of Rajasthan will be e-inaugurated. Additionally, appointment letters will be distributed to more than 10 thousand five hundred newly appointed personnel under the Rozgar Utsav. On the occasion, Mr Shah will also announce the formation of new Central Cooperative Banks and will remotely transfer funds to beneficiaries of various welfare schemes through Direct Benefit Transfer. The Ministry said that these beneficiaries will include those covered under the Pradhan Mantri Fasal Bima Yojana and the Pradhan Mantri Kisan Samman Nidhi Yojana.

**REV.PREZ PM-VAJPAYEE TRIBUTE**

మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్ పాయ్ వర్ధంతి సందర్భంగా న్యూఢిల్లీలోని సదైవ్ అటల్ స్మారకం వద్ద ఈరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ రాష్ట్రపతి రామ్ నాధ్ కోవింద్, రాజ్యసభ డిప్యూటి ఛైర్మన్ హరివంశ్ రాయ్, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, బిజెపి జాతీయ అధ్యక్షుడు నితీన్ నబీ, తదితరులు హాజరయ్యారు.

వాజ్ పాయ్ వారసత్వం దేశానికి ఎప్పుడూ స్ఫూర్తి నిస్తుందని, జాతి నిర్మాణంలో ఆయన నిబద్ధత తరతరాలకు స్ఫూర్తిదాయకరంగా ఉంటుందని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సామాజిక మాధ్యమంలో తెలిపారు.

భారతదేశ అభివృద్ధిలో వాజ్ పాయ్ పాత్ర అనన్య సామాన్యమైనదని ప్రధానమంత్రి అన్నారు.

ఈరోజుకి కూడా ప్రజలకు సేవ చేయడంలో వాజ్ పాయ్ త్యాగ నిరతిని తలచుకునే విధంగా ఉన్నదని, భవిష్యత్తులో కూడా మార్గదర్శకమని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా చెప్పారు.

**NSD**

**INDIA - BRICS MEETING**

12వ బ్రిక్స్ వాతావరణ మంత్రుల సమావేశం భారత్ అధ్యక్షతన మంగళవారం రోజున న్యూఢిల్లీలో ప్రారంభమవుతుంది. ఈ సమావేశానికి సంబంధించిన వాతావరణ మార్పు, స్థిరమైన అభివృద్ధి గురించి చర్చించడానికి వాతావరణ కార్యాచరణ సమితి, కాంటాక్ట్ గ్రూప్ రేపు సమావేశమవుతారు. భారత అధ్యక్షతన జరిగే బ్రిక్స్ 2026 సమావేశం స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరతల ఇతివృత్తంతో ఈ సమావేశం నిర్వహిస్తారు. కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో పర్యావరణ రక్షణ, సహకారాల గురించి చర్చలు జరుగుతాయని కేంద్ర మంత్రి తెలిపారు. బ్రిక్స్ సుస్థిరతమైన జీవన విధానం, విపత్తుల నుండి రక్షణ, ఆర్థికాభివృద్ధి, దత్తత వంటి నాలుగు అంశాలపై ఈ బ్రిక్స్ సమావేంలో చర్చిస్తారని కేంద్ర మంత్రి తెలిపారు.

**NSD**

**KERALAM ONAM FESTIVAL**

**NSD**

**IMD-WEATHER**

అరుణాచల్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిస్సా, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈశాన్య రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లోనూ, చత్తీస్ గడ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లధాఖ్, గిల్గిట్, బాల్టిస్తాన్, జార్ఖండ్, కొంకణ్, గోవా, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కూడా అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

**CRICKET - B'DESH AUSTRALIA**

బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా జట్ల మధ్య డార్విన్ లోని మర్రారా ఓవల్ లో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్ లో ఆస్ట్రేలియాపై బంగ్లాదేశ్ 9 వికెట్ల తేడాతో చారిత్రక విజయం సాధించింది. ఆస్ట్రేలియాలో బంగ్లాదేశ్‌కు ఇదే మొట్టమొదటి టెస్టు విజయం కావడం విశేషం.

**NSD**